# GOVERNMENT DEGREE COLLEGE
# BELLAMPALLY, Dist: MANCHERIAL

## BEST PRACTICES

- Clay Ganesh Idols preparation
- Natural Colours preparation




Preparation and distribution of clay idols of Lord Ganesh






**Preparation and distribution of clay idols of Lord Ganesh**








Awareness Rally organized by NSS unit and other NGOs




Releasing pamphlet on ecofriendly Lord Ganesh






**Preparation of clay idols of Lord Ganesh**




### కోరం లేక మండల సమావేశం వాయిదా

**భీమిని :** ఆదివారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీపీ బండి మహేశ్ గౌడ్ తెలిపారు. అంతకు ముందు అధికారులతో ఆయన సమీక్షాసమావేశం నిర్వహించారు. జజ్జరెల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్లలో పౌష్టికాహారం పక్కదారి పడుతుందని సర్పంచ్ నైతం నారాయణ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విష్ణుప్రియపై ఆగ్రహం వ్యక్తంచేశారు. జడ్పీటీసీ అల్లి మోహన్ మాట్లాడుతూ మండలంలో అంగన్‌వాడీ సెంటర్లు సక్రమంగా నడిచేలా చర్య లు తీసుకోవాలని కోరారు. అనంతరం వివిధ శాఖలతో సమీక్షించారు. తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీఓ శంకరమ్మ, సర్పంచులు మల్లయ్య, నైతం నారాయణ, మంచర్ల లక్ష్మి, గురుండ్ల సత్తమ్మ, ఏపీఓ సత్య ప్రసాద్, ఏపీఎం కోనయ్య, ఏఓ విజయ్, ఏఈపీఆర్ రాంచందర్, సీనియర్ సహాయకులు గిరిధర్, జూనియర్ సహాయకులు లలిత, కార్యదర్శులు జోసెఫ్ పాల్గొన్నారు.

సోమవారం 5, సెప్టెంబర్ 2016

# మట్టి గణపతులను పూజించండి

- గని ఎస్ఓ అల్లావుద్దీన్
- విగ్రహాల పంపిణీ

**కాసిపేట :** మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పూజించాలని కాసిపేట గని రక్షణాధికారి అల్లావుద్దీన్ పిలుపునిచ్చారు. ఆదివారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా సోమగూడెం కార్మిక కాలనీలో మట్టి వినాయక ప్రతిమలను కార్మిక కుటుంబాలకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో ఆకర్షణీయంగా తయారు చేయచేసిన విగ్రహాలు పర్యావరణాన్ని నాశనం చేస్తాయని, ఫలితంగా విగ్రహాలను నిమజ్జనం తర్వాత నీరు కలుషితమై జల చరాలు, పశు సంపద మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఏటా సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గుర్తింపు సంఘం నాయకులు వొడ్నాల రాజన్న, మేడ సమ్మయ్య, కార్ల మల్లయ్య, రవీందర్, కాలనీ వాసులున్నారు.


కాసిపేట : మట్టి వినాయక విగ్రహాలను అందిస్తున్న ఎస్ఓ, నాయకులు

**బెల్లంపల్లి,నమస్తే తెలంగాణ :** పట్టణంలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పలు బస్తీల్లో ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారి గజెల్లి మోహన్ మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, నమస్తే తెలంగాణ:** పట్టణంలో వాసవీ క్లబ్, వనితక్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపణీ చేశారు. బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘు వాసవీక్లబ్ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ ఆర్యవైశ్యసంఘం ప్రతినిధి పున్నం చంద్రు, క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి,నమస్తే తెలంగాణ:** బెల్లంపల్లిలోని ఏజెంట్ కార్యాలయంలో ఆదివారం సింగరేణిల ఆధ్వర్యంలో శాంతిఖని గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర్లు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్అధికారి మోహన్, కార్మికులు పాల్గొన్నారు.


బెల్లంపల్లి: మట్టివిగ్రహాలను పంపణీ చేస్తున్న ఎస్‌హెచ్‌వో రఘు


బెల్లంపల్లి: మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారి మోహన్

నమస్తే తెలంగాణ ఆదిలాబాద్
Mon, 05 September 2016
epaper.namasthetelangaana.com/c/13007804

# జాతీయ సేవా పథకం (NSS)


ప్రభుత్వ డిగ్రీ కళాశాల

బెల్లంపల్లి - 504 251, జిల్లా ఆదిలాబాద్.


## ప్రకృతిని ఆరాదిద్దాం-దేవుడిని పూజిద్దాం

ప్రియమైన ప్రజలారా! ప్రకృతి ప్రేమికులారా!!

నవ నాగరికత పేరుతో కాలుష్యం కోరల్లో చిక్కుకొని రోగాలతో బ్రతుకు వెళ్లదీస్తూ, రణగొణ ధ్వనులతో సహజీవనం చేస్తూ, అదే అభివృద్ధిగా భావిస్తూ, సుఖంగా జీవిస్తున్నామని మనకు మనమే ఆత్మవంచన చేసుకుంటున్న ఈ ఆధునిక యుగంలో గతాన్ని ఒక్కసారి స్మరించుకుంటే పూర్వ రోజులలో ఆనాటి ప్రజలు ప్రకృతితో మమేకమై, వాటిపైనే ఆధారపడి సహజీవనం చేస్తూ, నిరాడంబరంగా జీవిస్తూ, ఆరోగ్యంగా ఎలా జీవించారో అర్థమౌతుంది. అందువల్లనే ప్రకృతిని యధాతథంగా మన తరాలకు అందించడం జరిగింది. కాని మనం నేడు సుఖమయ జీవనానికి అలవాటు పడి ఆధునిక సౌకర్యాలతోని, విలాసాల కొరకు ప్రకృతి ప్రసాదించిన అడవులను సర్వనాశనం చేసి కాలుష్య కారకాలైన రసాయన ఫ్యాక్టరీలు స్థాపించి, ప్లాస్టిక్ వస్తువులపై మోజు పెంచుకొని, మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకుంటూ అభివృద్ధి అనే ముసుగులో బ్రతుకుతున్నాము. ఆ ముసుగును తొలగించాల్సిన బాధ్యత మనపైన ఉంది.

ఆనాటి రోజులను స్ఫూర్తిగా తీసుకొని మనము వీలైనంత మేరకు ప్రకృతిని మరియు పర్యావరణాన్ని కాపాడకపోతే భావితరాలు మనల్ని క్షమించవు. నేడు "వినాయక చవితి వేడుకలు" ఎంతో ఘనంగా జరుపుకోవాలనుకుంటున్న ఈ సమయంలో దీని వల్ల పర్యావరణానికి ఏమైన హాని కలుగుతుందా? అనేది. ఒక్కసారి ఆలోచించి దానిని నివారిస్తూనే వేడుకలు ఏ విధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవచ్చో పరిశీలిద్దాం.

**చేయాల్సినవి :**

- బంక మట్టితోనే వినాయకుని ప్రతిమను తయారుచేద్దాం.
- వినాయకుని పూజించాలంటే 22 రకాల పత్రి (ఆకులు) అవసరం కాబట్టి ఆ 22 రకాల మొక్కలను మన పరిసరాలలో నాటి పెంచి పోషిద్దాం.
- నిమజ్జనం చేసేటప్పుడు ప్రతిమతో పాటు పిండి పదార్థాలను మాత్రమే నీటిలో వదులుదాం.
- భక్తి ప్రపత్తులతో భక్తి పాటలనే తక్కువ ధ్వనితో, భజనలతో, చప్పట్లతో పాడుకుందాం.

**చేయకూడనివి :**

- వినాయకుడి ప్రతిమకు మెర్క్యూరి, లెడ్, ఆర్సెనిక్-క్రోమియం, నిఖేల్ కలిపియున్న మెరిసే రసాయనిక రంగులు వాడొద్దు. వీటితో నీటిలోని చేపలు ఇతర జీవరాసులు చనిపోతాయి.
- నిమజ్జనం చేసేప్పుడు నూనె, నెయ్యిలతో తయారు చేసిన పిండి వంటలు నీళ్లలో వదలొద్దు. ఇవి చేపలను ఉక్కిరిబిక్కిరి చేసి చంపేస్తాయి.
- నిమజ్జనం చేసేప్పుడు విగ్రహాల్ని బావుల్లోకాని, ఊట చెరువుల్లో కాని వదలొద్దు. ఎందుకంటే అక్కడ ఉండే ఊటలు ఆగిపోయే ప్రమాదం ఉంది.
- ఎక్కువ ధ్వనులతో (DJ Sound) పాటలు పెట్టవద్దు. ఈ చప్పుళ్లకు పక్షులు భయపడే అవకాశం ఉంది. చదువుకునే పిల్లలు, గుండె నొప్పితో బాధపడేవారు, వృద్ధులు ఈ ధ్వనులను తట్టుకోలేరు.
- వినాయక పూజ కార్యక్రమాలలో ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దు.

పై విషయాలను గమనించి మన ప్రకృతిని మనమే కాపాడుకుందాం !

**పర్యావరణ వినాశనం-జాతి వినాశనం**

**పర్యావరణ పరిరక్షనే-భావితరాలకు భవిష్యత్తు**

**కాలుష్యానికి తెర దించుదాం-పచ్చని పత్రి మొక్కలను పెంచుదాం**

**భూమి, జల కాలుష్యాన్ని నివారిద్దాం-భవిష్యత్తు తరాలను బ్రతుకనిద్దాం**


వాసవి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, బెల్లంపల్లి. ఫోన్ : 222285

# MAKING HOLI –NATURAL COLOURS

AIM :

Holi is the festival of joy.The joy does not disappoint us at any movement. For this every body should use natural colours to protect us from adverse effects.

OBJECTIVES:

To make the people aware of benefits by the usage of natural colours. Natural colours are eco friendly they can splash around as much colours as we want.

MATERIAL USED :

Students collected modhugu flowers to make naturally colours

PROCEDURE.

The students of GDC Bellmpally collected so many modugu flowers from the nearby forest , and boiled the flowers in the water for some time .After getting saffron colour from the flowers separated coloured water into a tin and left them to make cool after that they used for the celebration of Holi.

AWARENESS:

Synthetic colours have the combination of chemical invasion of lead oxide,copper sulphate ,aluminium bromide, and mercury sulphate,are harm ful chemicals.Colours made by these chemicals have a negative impact on air,water, soil, biodiversity and the environment as a whole.Natural colours make sure nothing to worry about on holi except getting drenched head to toe in colour. They are easy on our clothes.Chemicals cause irritation of eyes, and scalp it can dry the skin and lead to allergies,and cause hair loss also.To make the people aware of above mentioned adverse effects of synthetic colours our students made the natural colours with moduga flowers .




**Preparation of natural colours**



# సహజ రంగుల తయారీపై అవగాహన

**బెల్లంపల్లి:** హోలీ వేడుకలను రసాయనిక రంగులతో కాకుండా సహజ సిద్ధమైన పూలతో రంగులు తయారు చేసి జరుపుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం జాతీయ సేవా పతకం ఆధ్వర్యంలో సహజ రంగుల తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అటవీ ప్రాంతం నుంచి సేకరించి తీసుకువచ్చిన మోదుగ పూలనుంచి రంగులను తయారు చేసే విధానాన్ని చేసి చూపించారు. ప్రకృతిలో విరబూసిన పూలతో రంగులు తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో




**మోదుగుపూలతో విద్యార్థులు**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, అధ్యాపకులు లక్ష్మి నరసింహం, జీ. మోహన్, శంకర్, చంద్రశేఖర్, తిరుపతి, రాజశేఖర్, ఏకాంబరం, మాధవకృష్ణ, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వా

సాక్షి
SAKSHI TELUGU DAILY
Wed, 20 March 2019
https://epaper.sakshi.com/c/37754898

# హోలీ పండగకు సహజరంగులు వాడాలి

**బెల్లంపల్లి:** హోలీ పండుగను సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ అన్నారు. కళాశాలకు చెందిన జాతీయ సేవాపథకం విద్యార్థులు అడవిలో విరివిగా పూసిన మోదుగ పూలను తెచ్చి వాటిని ఉడకబెట్టి సహజసిద్ధమైన రంగును తయారు చేయడం అభినందనీయం అన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల రంగులను పక్కనబెట్టి అనేక రసాయనాలతో తయారు చేసిన రంగులు వినియోగించడంతో మనుషులకు కీడు చేయడంతో పాటు వాటి ద్వారా నీటివనరులు కూడా కలుషితం అవుతున్నాయన్నారు. అధ్యాపకులు లక్ష్మినర్సింహ,శంకర్, చంద్రశేఖర్, రాధిక, రాజశేఖర్, ఏకాంబరం, మాధవకృష్ణ, జి.మోహన్ పాల్గొన్నారు.



**సహజ రంగులు తయారుచేసిన విద్యార్థులు**

Eenadu epaper

# సహజ రంగులపై విద్యార్థులకు అవగాహన

**బెల్లంపల్లిటౌన్, మార్చి 19:** ప్రతి ఒక్కరూ హోళి రోజు ప్రకృతి నుంచి లభించే పూలతో కూడిన రంగులనే వాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మోదుగు పూలతో రంగులను తయారు చేశారు. కృత్రిమ రంగులు వాడడం ద్వారా చర్మ సంబదమైన వ్యాధులు వస్తాయని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గజెల్లి మోహన్, లక్ష్మీనరసింహం, రాధిక, శంకర్, చంద్రశేఖర్, తిరుపతి, రాజశేఖర్, ఏకాంబరం, మాదవకృష్ణ పాల్గొన్నారు.




రంగులు తయారు చేస్తున్న విద్యార్థులు


ఆంధ్రజ్యోతి Wed, 20 March 2019
https://epaper.andhrajyothy.com/c/37755937


# సహజ రంగుల తయారీపై అవగాహన




అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

**బెల్లంపల్లిటౌన్ :** హోళీ పండుగను పురస్కరించుకుని సహజ రంగుల తయారీ వాడకంపై మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అడవులలో లభించే మోదుగ పూలను ఒక రోజు నీటిలో నానబెట్టి మరుసటి రోజు మంటపై ఉడికించి సహజ రంగును తయారు చేయడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం గోపాల్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా దొరికే పూలు, ఆకులతో సహజ రంగులను తయారు చేసుకుని హోలిని ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ గజెల్లి మోహన్, లెక్చరర్లు లక్ష్మీనరసింహం, రాధిక, శంకర్, చంద్రశేఖర్, తిరుపతి, రాజశేఖర్, ఏకాంబరం, మాధవ కృష్ణ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ మంచిర్యాల
Wed, 20 March 2019
https://epaper.ntnews.com/c/

# సహజ రంగుల హోళి - అనారోగ్యానికి నివాళి

ప్రజలారా ! ఒక్క క్షణం ఆలోచించండి!

నేటి ఆధునిక సమాజంలో మనకు తెలిసి కొన్ని, తెలియకుండా కొన్ని మనం కొని తెచ్చుకుంటున్నాము. నిత్యం మనం ఉపయోగించే పాల ప్యాకెట్లలో ప్లాస్టిక్ రసాయనాలు, ఆహార పదార్థములలో కల్తీ, వివిధ రకాలైన కల్తీ నూనెలు, ఫాస్ట్‌ఫుడ్స్, మనం త్రాగే మినరల్ వాటర్ రూపంలో కొన్ని రసాయనాలు మనకు తెలియకుండానే మన శరీరంలోకి ప్రవేశించి వివిధ అనారోగ్య సమస్యలకు కారణభూతమవుతున్నాయి. వీటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదముందని ప్రజలు గమనించాలి.

కుల, మతాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు, స్త్రీలు ప్రతి సంవత్సరం ఎంతో సంతోషంగా జరుపుకునే పండగ హోళి. ఈ హోళీ నందు మనం ఉపయోగించే రంగులను గమనిద్దాం. సహజ రంగులతో హోళి జరుపుకుంటే మన ఆరోగ్యానికి గాని, పరిసరాలకు గాని, పర్యావరణానికి గాని ఎటువంటి హాని ఉండదు. కాని మనం ప్రతి సంవత్సరం ఉపయోగించే రంగులను పరిశీలిస్తే అవి జౌళి, అద్దకం పరిశ్రమలకు వాడే రసాయనాలు, ఇతర పారిశ్రామిక అవసరాలకోసం వినియోగించే రసాయన మిశ్రమాలను హోళీ కోసం రంగుల రూపంలో వాడుతున్నాము. ప్రధానంగా ఈ రంగుల్లో క్యాన్సర్ కారకమైన ఆస్‌బెస్టాస్ పొడి, సిలికా పొడి, మెరుపులు తెచ్చేందుకు మైకా పొడి, గాజు పొడివంటి వాటిని కలుపుతారు.

సహజంగా మన చర్మం ఆమ్ల స్వభావాన్ని కలిగియుంటుంది. రంగులకు క్షా;రా స్వభావం ఉంటుంది. వీటి వల్ల చర్మ వ్యాధులు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ రంగులు కంటిలోనికి వెళితే కార్నియా పొర దెబ్బతిని చూపు కోల్పోయే ప్రభావం ఉంటుంది.మనకు దొరికే రంగుల్లో ఉండే సమస్యలు పరిశీలిద్దాం.

| రంగు | | రసాయనాలు | | దుష్ప్రభావాలు |
|---|---|---|---|---|
| ఎరుపు | - | మెర్క్యూరీ సల్ఫేట్ | - | పక్షవాతం, చర్మ వ్యాధులు, కంటి చూపు కోల్పోవుట |
| నలుపు | - | లెడ్ ఆక్సైడ్, కాడ్మియం | - | మానసిక ఎదుగుదల లోపం, కిడ్నీల వైఫల్యం |
| ఉదా రంగు | - | క్రోమియం అయోడైడ్ | - | అలర్జీ, ఉబ్బసం, నిమోనియా, ఊపిరితిత్తుల వ్యాధులు |
| ఆకుపచ్చ | - | కాపర్ సల్ఫేట్ | - | కళ్ళకు సంబంధించిన వ్యాధులు |
| సిల్వర్ | - | అల్యూమినియం బ్రోమైడ్ | - | నాడి సంబంధ వ్యాధులు |
| సింథటిక్ | - | వివిధ రసాయన సమ్మేళనాలు | - | తాత్కాలిక కంటి చూపు కోల్పోవుట |

## సహజ రంగుల తయారీ :

ఎర్ర చందనం పొడికి బియ్యపు పిండి కలిపితే ఎరుపు రంగు పొడి తయారు అవుతుంది. బీట్ రూట్ ముక్కలను బాగా తురుమి ఉడికిస్తే ఆహ్లాదకరమైన ఎరుపు రంగు నీరు సిద్ధమవుతుంది. గోరింటాకు పొడికి బియ్యపు పిండి కలిపితే లేత, పచ్చరంగు వస్తుంది. ఛాయ పసుపుకు బియ్యం పిండిని కలిపి పసుపు రంగుగా వాడవచ్చు. బచ్చలి పండ్లతో ఉదా రంగు తయారవుతుంది.

ముఖ్యంగా పై విషయాలను యువతీ, యువకులు గమనించి తగిన జాగ్రత్తలు తీసుకొని రక్షణతో కూడిన ఆహ్లాద కరమైన హోళీ జరుపుకోవాలి. అంతే కాకుండా నీటి కొరతను ఎదుర్కొనే ఈ వేసవి కాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాలి. అంతేకాని "Colourful Rain Dance" తో నీటిని వృధా కానివ్వకూడదు. సహజ రంగుల ఉపయోగిస్తే నీటి సమస్యలు ఉండవు కాబట్టి నేటి యువత బాధ్యతతో మెలిగి ఆరోగ్యవంతమైన పౌరసమాజంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ......

**సంఘమిత్ర యూత్ క్లబ్**
బెల్లంపల్లి.

**జాతీయ సేవా పథకం (NSS)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బెల్లంపల్లి.

శుభాకాంక్షలతో...

**విన్నిక డిజిటల్ ఫొటోగ్రఫీ & వీడియోస్**
తాళ్లగురిజాల, మం॥ బెల్లంపల్లి, జిల్లా ఆదిలాబాద్. సెల్ : 9908820506.

వాసవి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, బెల్లంపల్లి. ఫోన్ : 222285

# BEST PRACTICE ACTIVITY- DONATION GIVEN BY STAFF OF GDC BELLAMPALLY TO MENTALLY RETARDED CHILD HOME MANCHERIAL

## పునరావాస కేంద్రానికి ఆర్థికసాయం



**ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్**

**మంచిర్యాల స్పోర్ట్స్:** మంచిర్యాలలోని కాలేజ్‌రోడ్‌గల తెలంగాణ మానసిక వికలాంగుల పునరవాస కేంద్రంలో ఉంటున్న 22మంది పోషణ కోసం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం బట్టలను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, ఎన్ఎస్ఎస్ అధికారి మోహన్, అధ్యాపకులు డాక్టర్ ఏకాంబరం, కాంపెల్లి శంకర్, తిరుపతి, రాజశేఖర్ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపాల్ మాట్లాడుతూ మానసిక వికలాంగులకు సహాయం చేయడం అభినందనీయమని నిర్వాహకులు రవిశంకర్, సిద్దం రమేశ్‌ను అభినందించారు.

## DONATION GIVEN BY STAFF OF GDC BELLAMPALLY TO MENTALLY RETARDED CHILD HOME MANCHERIAL

